www.prajasakti.com

ప్రజాశక్తి

సోమవారం 10 ఏప్రిల్ 2023 | 5 | ఏలూరు

స్పందన అర్జీలపై ఆడిట్ నిర్వహిస్తాం

కలెక్టర్ ప్రసన్న వెంకటేష్

ప్రజాశక్తి - ఏలూరు

స్పందనలో అందిన దరఖాస్తులను పారదర్శకంగా, నాణ్యమైన రీతిలో పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టర్ కార్యాలయంలో సోమవారం స్పందన కార్యక్రమంలో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించి వాటి పరిష్కారానికి అక్కడికక్కడే అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పేద ప్రజల సమస్య పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతిస్తుందని, స్పందన దరఖాస్తుల పరిష్కారంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మూడు నెలల్లో స్పందనలో అందిన ఫిర్యాదుల పరిష్కార తీరుపై ఆయా శాఖాధికారులతో సమగ్రంగా సమీక్షిస్తామన్నారు. అనంతరం ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.

చెట్ల కింద చదువులు..!

చెట్లకింద చదువుతున్న విద్యార్థులు

మాజీ మంత్రి ఆళ్ల నాని ఇలాకాలో దుర్భర పరిస్థితి

జిల్లా కేంద్రం ఏలూరులో డిగ్రీ విద్యార్థుల పరిస్థితి దారుణం

15 ఏళ్లుగా డిగ్రీ కాలేజీకి స్థలం, భవనాల్లేని దుస్థితి

కుర్చీలు, మరుగుదొడ్లు వంటి వసతుల్లేక 300 మంది విద్యార్థులు అవస్థలు

కలెక్టరేట్ వద్ద తరగతులు నిర్వహించి ఆందోళన

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

మాజీమంత్రి, ఏలూరు ఎంఎల్ఎ ఆళ్లనాని ఇలాకాలో డిగ్రీ విద్యార్థుల పరిస్థితి దుర్భరంగా మారింది. డిగ్రీ కాలేజీ మంజూరై 15 ఏళ్ళు గడుస్తున్నా ఇప్పటికీ స్థలంగానీ, భవనం గానీ ఏర్పాటు చేయలేదు. దీంతో విద్యార్థులు కోటదిబ్బపైన ఉన్న ఇంటర్ కాలేజీ రేకుల షెడ్లలోనూ, చెట్ల కింద వారికి తరగతులు నిర్వహించాల్సిన దయనీయ పరిస్థితి తలెత్తింది. ప్రభుత్వ కాలేజీల్లో చదివే విద్యార్థులంతా నిరుపేద కుటుంబాలకు చెందిన వారే. పేద విద్యార్థులు చదువుకునే కాలేజీల గురించి ప్రభుత్వాలకు ఏమాత్రమూ పట్టడం లేదు. 2006కు ముందు ఏలూరులో డిగ్రీ కాలేజీ ఏర్పాటు కోసం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థి సంఘాలు పెద్దఎత్తున పోరాటం చేశాయి. ఎట్టకేలకు 2008లో ప్రభుత్వం అధికారికంగా డిగ్రీ కాలేజీకి గుర్తింపు ఇస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. డిగ్రీ కాలేజీ ఏర్పాటు అప్పట్లో తాత్కాలికంగా కోటదిబ్బపైన ఉన్న ఇంటర్ కాలేజీ రేకుల షెడ్లలో ప్రారంభించారు. 15 ఏళ్లుగడిచినా ఇప్పటికీ డిగ్రీ కాలేజీకి సొంతభవనం ఏర్పాటు కాలేదు. దీంతో ఇంటర్ కాలేజీకి సంబంధించి ఏవైనా కార్యక్రమాలు జరిగితే డిగ్రీ విద్యార్థులు చెట్లకింద చదువుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రస్తుతం ఇక్కడ ఇంటర్ పరీక్ష పేపర్ల వాల్యుయేషన్ జరుగుతోంది. దీంతో విద్యార్థులకు తరగతి గదులు లేకుండా పోయాయి. చెట్లకిందే చదువుకోవాల్సి వస్తోంది. ప్రస్తుతం ఏలూరు డిగ్రీకాలేజీలో మొదటి ఏడాది విద్యార్థులు 57 మంది, రెండో సంవత్సరం చదువుతున్న విద్యార్థులు 137 మంది, తృతీయ సంవత్సరం విద్యార్థులు 98 మంది దాదాపు 300 మంది విద్యార్థులున్నారు. మొత్తం 15 సెక్షన్లుగా విభజించారు. ఇక్కడ బిఎస్‌సి, బిజెడ్స్, బిఎ కోర్సులు నడుస్తున్నాయి. అంధ విద్యార్థులు ఇక్కడ పెద్దఎత్తున చదువుతున్నారు. ఇంతమంది విద్యార్థులు ఉన్నప్పటికీ డిగ్రీకాలేజీకి స్థలంగానీ, భవనంగానీ లేకుండా పోయింది. డిగ్రీ కాలేజీ ఏర్పాటయ్యాక ఇప్పటి వరకూ దాదాపు 15 బ్యాచ్‌లు ఎన్నో ఇబ్బందులు పడుతూ విద్యాభ్యాసం పూర్తిచేశాయి. ఏలూరు నియోజకవర్గానికి ఎంఎల్ఎగా ఆళ్లనాని ఉండగా డిగ్రీ కాలేజీ మంజూరైంది. ఆ తర్వాత ఇప్పటి వరకూ ఆయన పదేళ్లకు పైగా ఎంఎల్ఎగా, మంత్రిగా కూడా పనిచేశారు. 2014 నుంచి 2019 వరకూ టిడిపి ఎంఎల్ఎ ఉన్నారు. ఎవ్వరూ కూడా డిగ్రీ కాలేజీకి సొంతభవనాల ఏర్పాటు గురించి పట్టించుకోలేదు. ఒకసారి తంగెళ్లమూడి, మరోసారి సత్రంపాడులో ఏర్పాటు చేస్తామని చర్చసాగిన విద్యార్థులకు దూరభారమయ్యే పరిస్థితి ఉండటంతో ముందుకుసాగలేదు. ఎంఎల్ఎ ఆళ్ల నానికి డిగ్రీ విద్యార్థులు గోడు పట్టడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

కనీస సదుపాయాలు లేని దుస్థితి

డిగ్రీ విద్యార్థులకు ఒకేఒక్క ల్యాబ్ ఉన్నట్లు విద్యార్థులు చెబుతున్నారు. సరైన కుర్చీలుగానీ, టేబుళ్లుగానీ విద్యార్థులకు లేవు. మరుగుదొడ్లు లేక విద్యార్థినులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పూర్తిస్థాయిలో విద్యార్థుల సంఖ్యలేదు కాబట్టి భవనాలు నిర్మించడం లేదంటూ చెబుతున్న తీరు అత్యంత దారుణమని చెప్పొచ్చు. డిగ్రీ కాలేజీకి సొంత భవనాలు నిర్మించాలని, అప్పటి వరకూ తాత్కలిక వసతి ఏర్పాటు చేయాలని విద్యార్థులు రోడెక్కి ఆందోళనలు చేయాల్సిన దుస్థితి ఏర్పడింది. ఆళ్ల నానిని కలిసేందుకు విద్యార్థులు, విద్యార్థి సంఘాల నాయకులు ప్రయత్నాలు చేసినా అవకాశం ఇవ్వలేదని విద్యార్థులు చెబుతున్నారు.

కనీసం మరుగుదొడ్లు లేవు

పి.దుర్గాప్రసాద్, డిగ్రీ ద్వితీయ సంవత్సరం

ఏలూరులో డిగ్రీ కాలేజీకి సొంతభవనం లేకపోవడంతో చెట్ల కింద, రేకుల షెడ్లలోనే చదువుకోవాల్సి వస్తోంది. ల్యాబ్ సౌకర్యం, కుర్చీలు, మరుగుదొడ్లుగానీ ఏఒక్కటీ సరిగా లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. ప్రస్తుతం డిగ్రీ కాలేజీకి తాత్కాలిక వసతులు ఏర్పాటు చేసి, శాశ్వత భవనాల నిర్మాణం చేపట్టాలి. లేకపోతే విద్యార్థులు చదువుకు దూరం కావాల్సిన పరిస్థితి ఏర్పడనుంది.

తరగతి గదుల్లో స్పాట్ వాల్యుయేషన్.. ఆరుబయట చదువులు

సిహెచ్.రాజేశ్వరి, డిగ్రీ, ద్వితీయ సంవత్సరం

ఇంటర్ స్పాట్ వాల్యుయేషన్ కారణంగా చెట్ల కింద ఆరుబయటే చదువుసాగించాల్సిన పరిస్థితి ఏర్పడింది. సొంత భవనాలు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. కనీసం బ్లాక్‌బోర్డులు కూడా లేవు. డిగ్రీ కాలేజీకి సొంత భవనాలు ఏర్పాటు చేస్తే ఎంతోమంది విద్యార్థులు చదువుకునేందుకు ముందుకు వస్తారు. తక్షణం భవనాలు ఏర్పాటు చేయాలి.

రోడ్డుపై తరగతులు నిర్వహించి విద్యార్థుల నిరసన

పాఠాలు చెప్పిన ఎంఎల్‌సి షేక్ సాబ్జీ

కలెక్టరేట్ వద్ద రోడ్డుపై విద్యార్థులకు పాఠాలు చెబుతూ నిరసన తెలుపుతున్న సాబ్జీ

ఏలూరు:ఏలూరు ప్రభుత్వ డిగ్రీ కాలేజీకి భవనాలు నిర్మించాలని డిమాండ్ చేస్తూ స్థానిక కలెక్టరేట్ వద్ద రోడ్డుపై బైఠాయించి విద్యార్థులు చదువుకుంటూ వినూత్నంగా సోమవారం నిరసన తెలిపారు. కలెక్టరేట్ వద్ద విద్యార్థులకు క్లాసులు నిర్వహించారు. డిగ్రీ కళాశాలకు శాశ్వత భవన నిర్మాణం, తాత్కాలిక వసతి సౌకర్యం లేకపోవడం వల్ల క్లాసులు చెట్ల కింద నడపాల్సిన పరిస్థితి ఏర్పడిందని, ఈ సమస్యను కలెక్టర్‌కు తెలిపేందుకు కళాశాల విద్యార్థులందరూ కలెక్టరేట్ వద్ద క్లాసులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంఎల్‌సి షేక్ సాబ్జీ మాట్లాడుతూ విద్యార్థులకు రోడ్డు మీద పాఠాలు బోధించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ దేశ భవిష్యత్తును నిర్ణయించాల్సిన విద్యార్థులకు చెట్లకింద తరగతులు నిర్వహించడం దుర్మార్గమన్నారు. కళాశాలకు సొంత భవనం లేకపోవడం అవమానకరమన్నారు. ఉద్యమానికి నిరంతరం అండగా ఉంటానని సాబ్జీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కె.లెనిన్, పిడిఎస్‌యు జిల్లా కార్యదర్శి నాని, ఐసా అనిల్, సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రామకృష్ణ పాల్గొన్నారు.

నిర్వాసితులకు పరిహారమివ్వండి

ఎంఎల్‌సి షేక్ సాబ్జీ, సిపిఎం జిల్లాకార్యదర్శి ఎ.రవి

కలెక్టరేట్ వద్ద పోలవరం నిర్వాసితుల ఆందోళన

పలు ప్రజాసంఘాల మద్దతు

ప్రజాశక్తి - ఏలూరు

41.15 కాంటూరులో చేర్చిన పది గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి సర్వే చేసి తక్షణం నిర్వాసితులకు పరిహారం అందించాలని ఉభయగోదావరి జిల్లాల ఎంఎల్‌సి షేక్ సాబ్జీ, ప్రాజెక్టు నిర్వాసితుల సంఘం రాష్ట్ర నాయకులు, సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి డిమాండ్ చేశారు. సోమవారం నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల సంఘం ఆధ్వర్యంలో ఏలూరులోని కలెక్టరేట్ వద్ద పెద్దఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సాబ్జీ, రవి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వాసితులను పోలవరంపై మోసంచేస్తూ తీవ్రమైన [illegible] నెడుతున్నారన్నారు. నిర్వాసితుల సమస్యలు ప్రభుత్వానికి పట్టడం లేదని విమర్శించారు.

ఆందోళన చేస్తున్న నిర్వాసితులు

కుక్కునూరు మండలంలో 41.15 కాంటూరులో అదనంగా కొండపల్లిముక్తి, మాధవరం, ఎల్లప్పగూడెం, ఆంబోతులగూడెం, చెరువుకొమ్ముగూడెం, రావిగూడెం, ముత్యాలంపాడు, ఎర్రవూరు, వింజరం, బెస్తగూడెం గ్రామాలను చేర్చామని చెబుతున్నా నేటికీ స్పష్టత లేదన్నారు. ముంపులో ఉన్న మర్రిపాడు, కొత్తూరు, సీతారామనగరం, శ్రీధరవేలు, దాచవరం గ్రామాల్లో ముంపు పరిధిలోకి చేర్చకపోవడం నిర్వాసితుల పట్ల ప్రభుత్వం ఎలాంటి ప్రేమ చూపుతుందో అర్థమవుతుందన్నారు. గత ఏడాది వచ్చిన గోదావరి వరదలకు సర్వం కోల్పోయి తీవ్రఇబ్బందులు పడినప్పటికీ రాష్ట్రప్రభుత్వం మాత్రం నిర్వాసితులందరికీ న్యాయం చేస్తామని చెబుతూనే తీరని అన్యాయం చేస్తుందన్నారు. మండలంలోని 41.15లో చేర్చిన పది గ్రామాలకు తక్షణం సర్వే నిర్వహించి పరిహారం ఇవ్వాలని, గ్రామసభలు జరపాలన్నారు. గతంలో 41.15 కాంటూరులో ఉన్న గ్రామాలకు సగం పరిహారం ఇచ్చి చేతులు దులుపుకున్నారన్నారు. మిగిలిన లబ్ధిదారులకు పరిహారం వెంటనే చెల్లించాలని మర్రిపాడు, కొత్తూరు, సీతారామనగరం, దాచారం, శ్రీధర గ్రామాలను 41.15 కాంటూరులో చేర్చి పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికీ ఆర్అండ్ఆర్ పరిహారం చెల్లించాలని, గోదావరి వరదల్లో దెబ్బతిన్న ఇళ్లకు నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. అనంతరం వినతిపత్రాన్ని జెసికి అందజేశారు. ఈ ధర్నాకు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పి.కిషోర్, ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పిల్లి రామకృష్ణ, రైతుసంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ సంఘీభావం తెలిపారు. అనంతరం సమస్యలపై కలెక్టర్ ప్రసన్న వెంకటేష్‌తో ఎమ్మెల్సీ ఎంఎల్‌సి సాబ్జీ మాట్లాడారు. ఆయన సానుకూలంగా స్పందించారు. త్వరలో నిర్వాసితుల సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ ధర్నాలో నిర్వాసితుల సంఘం నాయకులు యర్రంశెట్టి నాగేంద్రరావు, యర్నం సాయికిరణ్, మేడిపల్లి బాబు, మాధవరం సర్పంచి చిన్నాయన, నిర్వాసితులు మోహన్‌రావు, రోశమ్మ, సారంగి లక్ష్మి, కొండమ్మ, కోండ్రు వెంకట్రావు పాల్గొన్నారు.

జెసిగా లావణ్యవేణి బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - ఏలూరు


బాధ్యతలు చేపడుతున్న జెసి

జిల్లా జాయింట్ కలెక్టర్‌గా బి.లావణ్యవేణి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. తొలుత కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆమె కలెక్టర్ ప్రసన్న వెంకటేష్‌ను మర్యాపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఆమెకు కలెక్టర్ అభినందనలు తెలిపారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం జెసి మాట్లాడుతూ గోదావరి జిల్లాలు అభివృద్ధికి మారుపేరని అందులో ఏలూరు జిల్లా ఎక్కువ సారవంతమైన భూములతో అన్ని రకాలుగా అభివృద్ధి చెందిన ప్రాంతమన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించి చాలా ప్రాధాన్యత కార్యక్రమాలున్నాయని వాటిలో ముఖ్యంగా భూముల రీ సర్వే జరుగుతుందన్నారు. జిల్లాలో అన్ని గ్రామాల్లో రీ సర్వే పూర్తిచేసి రైతులకు సమస్యలు లేకుండా భూమి సరిహద్దులు నిర్ధారించడం, దీర్ఘకాలంగా ఉన్న భూ సమస్యలు క్షేత్రస్థాయిలో పరిష్కరించే విధంగా భూ సరిహద్దులు నిర్ధారిస్తే రానున్న వందేళ్ల వరకూ ఎలాంటి భూ సమస్యలు లేకుండా చూసుకోవడానికి ఇది మంచి కార్యక్రమమని పేర్కొన్నారు. పోలవరం, మెట్ట ప్రాంతంలో ఉన్న నూజివీడు ఉన్నాయని ఇక్కడ భూ సేకరణ పూర్తయిందని ఆర్అండ్ఆర్ ఉందని ఇందుకు సంబంధించిన పెండింగ్ సమస్యలు పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటూ పునరావాస బాధితులను అక్కడ కాలనీలకు తరలించే కార్యక్రమం త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. అదే విధంగా పేదలకు సంబంధించి ఇళ్ల పట్టాలు, ఎస్సైన్‌మెంట్ ల్యాండ్‌కు సంబంధించిన విషయాలను కూడా పూర్తి చేసి బిపిఎల్ కుటుంబాలకు ఎస్సైన్‌మెంట్ పట్టాలిచ్చేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం జెసికి నూజివీడు సబ్ కలెక్టర్ ఆదర్స్‌రాజేంద్రన్, జిల్లా రెవెన్యూ అధికారి ఎవిఎస్ఎస్.మూర్తి, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజరు మంజుభార్గవి, డిఎస్ఒ ఆర్ఎస్ఎస్.రాజు, ఏలూరు తహశీల్దారు బి.సోమశేఖర్ పూలమొక్కలు అందజేసి అభినందనలు తెలిపారు. అనంతరం జెసి నేరుగా స్పందన కార్యక్రమంలో పాల్గొని, ప్రజల నుండి వినతులు స్వీకరించారు. అనంతరం ఆమె జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.పురుషోత్తంకుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.

వడ్డీ రాయితీ బకాయిలు విడుదల చేయండి

ఎపి రైతు సంఘం డిమాండ్

ప్రజాశక్తి - ఏలూరు

2010 నుండి 2013 వరకూ దీర్ఘకాలిక వ్యవసాయ రుణాలకు సంబంధించిన ఆరు శాతం వడ్డీ రాయితీ నిధుల బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలని ఎపి రైతు సంఘం ఏలూరు జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు స్థానిక అన్నే భవనంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు నిమ్మగడ్డ నరసింహ, జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ ఆరు శాతం వడ్డీ రాయితీకి సంబంధించి అప్పటి రాష్ట్ర ప్రభుత్వం జిఒ జారీ చేసిందని, ఆ మేరకు జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ పరిధిలో 280 సహకార సంఘాల్లో రూ.27.51 కోట్లు వడ్డీ రాయితీ సొమ్మును రైతులకు అందజేశారని చెప్పారు. 2013-14 ఆర్థిక సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం వడ్డీ రాయితీలను నిలిపివేయడం వల్ల ఆ బకాయిలు డిసిసిబిలకు చెల్లించకపోవడంతో ఆ మొత్తాలను డిసిసిబిలు బకాయిలుగా చూపిస్తున్నాయన్నారు. ఆ బకాయిలు రాష్ట్ర ప్రభుత్వం వైపు నుండి రావని నిర్ధారణ కావడంతో సహకార సంఘాల నిధుల నుండి డిసిసిబిలకు చెల్లించాలని ఉత్తర్వులు ఇవ్వడం వల్ల సహకార సంఘాలు నష్టాల ఊబిలో కూరుకుపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. సహకార సంఘాలు మళ్లీ రైతుల నుండి ఆరు శాతం వడ్డీ రాయితీ వసూలు చేస్తే అన్నదాతలు ఇబ్బందులు పడతారని చెప్పారు. జిల్లా సహకార కేంద్ర బ్యాంకు పరిధిలో రావాల్సిన ఆరు శాతం వడ్డీ రాయితీ నిధులను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసి సహకార సంఘాలను, రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. సహకార కేంద్ర బ్యాంకులు, సహకార సంఘాలు, రైతులు ఐక్యంగా వడ్డీ రాయితీ నిధుల సాధన కోసం ఆందోళనలు చేపట్టి రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు.

బోయ, వాల్మీకులను ఎస్‌టిల్లో చేర్చొద్దని ధర్నా

ప్రజాశక్తి - బుట్టాయగూడెం


ధర్నా చేస్తున్న గిరిజనులు, నాయకులు

బోయ/వాల్మీకులను ఎస్‌టి జాబితాలో కలపాలనే అసెంబ్లీ తీర్మానాన్ని వెనక్కి తీసుకోవాలని సిపిఐఎంఎల్ న్యూ డెమోక్రసీ, అఖిలభారత రైతుకూలి సంఘం ఎఐకెఎంఎస్ ఆదివాసి గిరిజన సంఘాల ఆధ్వర్యంలో పలు సచివాలయాల ముందు సోమవారం ధర్నాలు నిర్వహించారు. రెడ్డి గణపవరం సచివాలయం ముందు జరిగిన ధర్నాలో పిడిఎస్‌యు రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి ఎస్.రామ్మోహన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గత అసెంబ్లీ సమావేశాల్లో ఈ రాష్ట్రంలో ఉన్న బోయ, వాల్మీకులను ఎస్‌టి జాబితాలో చేర్చాలని శాసనసభ తీర్మానం చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. ఆదివాసీ, గిరిజన ప్రజలు ఆర్థిక, సామాజిక, రాజకీయ, సాంస్కృతికంగా నేటికీ వెనుకబడి ఉన్నారని, వీరి అభివృద్ధికి పాలకవర్గాలు తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నాయన్నారు. ఏజెన్సీ షెడ్యూల్డ్ ప్రాంతంలో విద్యా, వైద్యం నీళ్లు, ఉద్యోగ నియమకాల విషయంలో తీవ్ర నిర్లక్ష్యం జరుగుతుందన్నారు. మండలంలోని పలు సచివాలయాల్లో రెడ్డిగణపవరం, అలివేరు, దొరమామిడి, తెల్లంవారిగూడెం, సీతప్పగూడెం, నిమ్మలగూడెం, నూతి రామన్నపాలెం, కెఆర్.పురం, పులిరాముడుగూడెం, అంతర్వేదిగూడెం, బుట్టాయగూడెం తదితర సచివాలయాల ముందు ధర్నాలు నిర్వహించి కార్యదర్శులకు వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా నాయకులు కారం రాఘవ, ప్రగతిశీల యువజన సంఘం డివిజన్ సహాయ కార్యదర్శి టి.బాబూరావు, గుజ్జు రమేష్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వీర్రాజు, సుబ్బారావు, దుర్గారావు, కృష్ణపండు, వెంకటేష్, పేతురు, ప్రసాద్, రాజు, కట్టం శరమయ్య, సింగరాజు నాగదుర్గ, లక్ష్మీ నాగమ్మ, చిలకమ్మ, శాంతమ్మ పాల్గొన్నారు.

రక్తదానం చేసి ప్రాణదాతలు కండి

ప్రజాశక్తి - ఏలూరు టౌన్

రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని కలెక్టర్ ప్రసన్నవెంకటేష్ అన్నారు. స్థానిక రామచంద్ర ఇంజినీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్, ఎంబిఎ, టీమ్ దేర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన రక్తదాన శిబిరంలో కలెక్టర్ ప్రసన్న వెంకటేష్, దెందులూరు ఎంఎల్ఎ కొఠారు అబ్బయ్యచౌదరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తలసేమియావారికి, గర్భిణులకు, ప్రమాదాల్లో గాయపడినవారికి రక్తం ఎంతో అవసరమన్నారు. అటువంటి వారికి అవసరమైన సమయంలో రక్తం అందించేందుకు ఇటువంటి శిబిరాల ద్వారా సేకరించిన రక్తం ఎంతో మేలు చేస్తుందన్నారు. రక్తదానంపై ఎటువంటి అపోహలు పడకుండా ఆరోగ్యవంతులైన ప్రతిఒక్కరూ రక్తదానం చేయవచ్చన్నారు. ముఖ్యంగా యువత రక్తదానం చేసి ప్రమాదంలో ఉన్నవారి ప్రాణాలు నిలబెట్టాలన్నారు. దెందులూరు ఎంఎల్ఎ కొఠారు అబ్బయ్యచౌదరి మాట్లాడుతూ రక్తదానం చేయడం వల్ల ఎంతో మంది ప్రాణాలను కాపాడవచ్చన్నారు. ఇటువంటి కార్యక్రమం ఏర్పాటు చేసిన కళాశాల యాజమాన్యాన్ని, విద్యార్థులను ఆయన అభినందించారు. ఈ రక్తదానం శిబిరంలో దాదాపు వంద మంది విద్యార్థులు, అధ్యాపకులు రక్తదానం చేశారు. ఏలూరు జిజిహెచ్, వసుంధర బ్లడ్ బ్యాంక్ వారు రక్తదానం శిబిరంలో పాల్గొని రక్తాన్ని సేకరించారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువకేంద్రం జిల్లా కో-ఆర్డినేటర్ దూలం కిషోర్, డిఎంహెచ్ఒ డాక్టర్ డి.ఆశ, నూరు సార్లు రక్తదానం చేసిన బావిశెట్టి చిరంజీవి, రామచంద్ర ఇంజినీరింగ్ కళాశాల ఎండి కె.సాయిరోహిత్, ప్రిన్సిపల్ డాక్టర్ వి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నిర్మాణ కార్మికుని కుటుంబాన్నిఆదుకోవాలి

ప్రజాశక్తి - ఉంగుటూరు

విద్యుదాఘాతంతో మృతి చెందిన భవన నిర్మాణ కార్మికుడి కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలని భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు నారపల్లి రమణరావు కోరారు. బాధిత కుటుంబాన్ని సిఐటియు బృందం సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా రమణరావు మాటాడుతూ పోరాటాల ద్వారా సాధించుకున్న సంక్షేమ బోర్డును రాష్ట్రప్రభుత్వం నిర్వీర్యం చేసిందన్నారు. పథకాలు అమల్లో ఉండుంటే విద్యుదాఘాతంతో మృతి చెందిన భవన నిర్మాణ కార్మికుడి కుటుంబానికి సంక్షేమ బోర్డు ద్వారా రూ.5.20లక్షలు వచ్చుండేవన్నారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలని కోరారు. పరామర్శించినవారిలో సిఐటియు మండల అధ్యక్ష, కార్యదర్శులు సిరా అప్పారావు, కొక్కిరిపాటి వెంకట్రావు, షేక్ రాంతూలా పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి - టి.నరసాపురం

మండలంలోని అప్పలరాజుగూడెం ఎపి బాలుర గురుకుల పాఠశాలలో 2023-24 విద్యా సంవత్సరానికి ఐదో తరగతిలో ప్రవేశానికి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు అప్పలరాజుగూడెం బాలుర గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ టి.నరసింహస్వామి సోమవారం విలేకర్లకు తెలిపారు. 2021-2023 విద్యా సంవత్సరాల్లో వరుసగా 3, 4 తరగతులు చదివిన ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో గ్రామీణ ప్రాంత ఒసి, బిసి, ఎస్‌సి, ఎస్‌టి అనాథ, వికలాంగులు, సైనికోద్యోగుల పిల్లల అర్హులని తెలిపారు. పట్టణ ప్రాంతాల ఎస్‌సి, ఎస్‌టి సామాజిక తరగతికి చెందిన వారు అర్హులేనని తెలిపారు. ఆసక్తి ఉన్న వారు ఈ నెల 24వ తేదీ లోపు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తుదారులకు మే నెల 20న తెలుగు, ఇంగ్లీషు భాషల్లో ప్రవేశ పరీక్ష ఉంటుందని చెప్పారు. ఆరో తరగతిలో ఖాళీ సీట్లకు కూడా ప్రవేశ పరీక్షకు దరఖాస్తులు ఆన్‌లైన్ ద్వారా స్వీకరిస్తున్నట్లు తెలిపారు.

విద్యుత్ ఛార్జీల పెంపుపై టిడిపి నిరసన

ప్రజాశక్తి - నూజివీడు రూరల్

వైసిపి ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలను దొడ్డిదారిన పెంచుతూ ప్రజలను లూటీ చేస్తుందని టిడిపి నూజివీడు నియోజకవర్గ ఇన్‌ఛార్జి, మాజీ ఎంఎల్ఎ ముద్దరబోయిన వెంకటేశ్వరరావు అన్నారు. రాష్ట్రంలో పెరిగిన విద్యుత్ ఛార్జీలను నిరసిస్తూ సోమవారం స్థానిక డిఇ కార్యాలయం వద్ద టిడిపి నేతలు నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ దుర్గాప్రసాద్, పట్టణ ప్రధాన కార్యదర్శి పల్లి నాగరాజు, రాష్ట్ర బిసి సెల్ కార్య నిర్వహణ కార్యదర్శి తలపంటి రాజశేఖర్, నూజివీడు మండల ప్రధాన కార్యదర్శి ముదగన గిరిబాబు, రాష్ట్ర ఎస్‌టి సెల్ నాయకులు బాణావతు బద్రు నాయక్ పాల్గొన్నారు.

చాట్రాయి : విద్యుత్ ఛార్జీల పెంపును నిరసిస్తూ మండల కేంద్రమైన చాట్రాయిలో విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద టిడిపి మండల అధ్యక్షులు మరిడి వెంకటేశ్వరరావు (చిట్టిబాబు) ఆధ్వర్యంలో టిడిపి అధికార ప్రతినిధి మందపాటి బసవరెడ్డి, టిడిపి తెలుగు రైతు జిల్లా కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు బైఠాయించి నిరసన తెలిపారు. అనంతరం సబ్ స్టేషన్ వద్ద విద్యుత్ శాఖ ఎఇ సంజయ్‌కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల ప్రధాన కార్యదర్శి పలగాని దుర్గారావు, టిడిపి గ్రామ అధ్యక్షులు గడ్డం ప్రభాకర్‌రెడ్డి, మండల కార్యదర్శి కంచర్ల హనుమంతరావు పాల్గొన్నారు.

చింతలపూడి : పెంచిన విద్యుత్ ఛార్జీలు వెంటనే తగ్గించాలని చింతలపూడి ఎఎంసి మాజీ ఛైర్మన్ జగ్గవరపు ముత్తారెడ్డి డిమాండ్ చేశారు. పట్టణంలో, రాఘవపురం సబ్ స్టేషన్ వద్ద టిడిపి నాయకులు నిరసన తెలిపారు. పార్టీ మండల కార్యదర్శి కొండ్రు దేవా, పార్టీ పట్టణ అధ్యక్షులు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ముసునూరు : జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకొచ్చాక విద్యుత్ ఛార్జీలు పెంచడమే తప్ప తగ్గించడంలేదని టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ గద్దె రఘుబాబు అన్నారు. ఈ మేరకు మండలంలోని ముసునూరు విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద టిడిపి మండల నాయకుల ఆధ్వర్యంలో సోమవారం నిరసన తెలిపారు. అనంతరం విద్యుత్ శాఖ ఎఇకి వినతపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల ఉపాధ్యక్షులు కొల్లి గంగారామ్, నాయకులు రాపర్ల బాలకృష్ణ, రాపర్ల ప్రతాప్, సూర్యదేవర నాగమంజుల శ్రీనివాసరావు, మోహన్‌రావు, ఫణి, పాకనాటి సీతారామ్, మేదరమెట్ల సురేంద్ర, మందలపు ధర్మరాజు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

లింగపాలెం : పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని టిడిపి ఆధ్వర్యంలో లింగపాలెం లింగపాలెం సబ్‌స్టేషన్ వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా టిడిపి మండల అధ్యక్షులు గరిమళ్ల చలపతిరావు మాట్లాడుతూ యూనిట్ ధరలను తగ్గించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ రైతు అధ్యక్షులు మోరంపూడి మల్లికార్జునరావు, మండల ప్రధాన కార్యదర్శి చెన్ను శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు.

జీలుగుమిల్లి : పెంచిన కరెంట్ ఛార్జీలను తగ్గించాలని టిడిపి ఆధ్వర్యంలో సోమవారం జీలుగుమిల్లి సబ్ స్టేషన్ వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు సుంకవల్లి సాయి, ఎంపిటిసి సభ్యులు నాలి శ్రీను, సర్పంచి వనమా రాంబాబు, సీనియర్ నాయకులు తమ్మన సాంబ, గుడిపాటి పుల్లయ్య, ఉండవల్లి కిరణ్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

జంగారెడ్డిగూడెం : పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని టిడిపి మండల అధ్యక్షులు ఎస్.సత్యనారాయణ, మండల రైతు అధ్యక్షులు ఎలికే ప్రసాద్ డిమాండ్ చేశారు. ఈ మేరకు లక్కవరం 33/11 కెవి సబ్ స్టేషన్ వద్ద సోమవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు.

మండవల్లి : విద్యుత్ ఛార్జీలను పెంచి సిఎం జగన్ ప్రజల నడ్డి విరుస్తున్నారని టిడిపి మండల అధ్యక్షుడు నారగాని వీర వెంకట నాగేశ్వరరావు విమర్శించారు. పెరికిగూడెం విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద సోమవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు విజయ్, తెలుగు రైతు అధ్యక్షులు ముల్లపూడి సత్తిబాబు, జిల్లా ఎస్‌సి కార్యదర్శి పల్లి వెంకటేశ్వరరావు, ఎనికె.రాంబాబు పాల్గొన్నారు.

పోలవరం : విద్యుత్ ఛార్జీల పెంపునకు, రైతుల మోటార్లుకు మీటర్లు అమర్చడాన్ని నిరసిస్తూ టిడిపి పోలవరం మండల అధ్యక్షులు బొడ్డు కృష్ణ ఆధ్వర్యంలో టిడిపి నేతలు పోలవరం సబ్‌స్టేషన్ వద్ద నిరసన వ్యక్తం చేశారు. అనంతరం సబ్ స్టేషన్‌లో అసిస్టెంట్ ఇంజినీర్‌కి వినతిపత్రం అందించారు.

నూజివీడు : గడచిన నాలుగేళ్లుగా రాష్ట్రాన్ని సిఎం జగన్ దోపిడీ చేసిన తీరు దేశంలో మరెక్కడా లేదని మార్కెట్ యార్డ్ మాజీ ఛైర్మన్, రావిచర్ల గ్రామ సర్పంచి కాపా శ్రీనివాసరావు అన్నారు. నూజివీడులో వారు సోమవారం మాట్లాడుతూ సామాన్యులపై విద్యుత్ ఛార్జీల భారం విపరీతంగా పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.

కైకలూరు : వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏడుసార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి సామాన్యులపై భారం మోపిందని టిడిపి నాయకులు విమర్శించారు. ఈ మేరకు సబ్ స్టేషన్ వద్ద సోమవారం నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు పి.త్రినాధ్‌రాజు, జెడ్‌పిటిసి మాజీ సభ్యులు విజయలక్ష్మి, రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వహక కార్యదర్శి పూల రాజీ, పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ జా పాల్గొన్నారు.

కామవరపుకోట : కామవరపుకోట 32 కెవి సబ్ స్టేషన్ వద్ద టిడిపి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం ప్లకార్డులు ప్రదర్శిస్తూ రోడ్డుపై బైఠాయించారు. ఈ సందర్భంగా మాజీ ఎంఎల్ఎ ఘంటా మురళి మాట్లాడారు. అనంతరం ఎలక్ట్రికల్ ఎడిఇ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందించారు.

చాటపర్రులో వైసిపి, టిడిపి నేతల మధ్య వివాదం

ఏలూరు టౌన్ :విద్యుత్ ఛార్జీల పెంపుపై టిడిపి మండల నేతలు చాటపర్రులో నిరసన వ్యక్తం చేస్తున్న సమయంలో ఉద్రిక్తతకు దారి తీసింది. గ్రామానికి చేసిన పనుల విషయంలో టిడిపి, వైసిపి నేతల మధ్య మాటల యుద్ధం కొనసాగింది. మాట మాట పెరిగి టిడిపి, వైసిపి నేతల మధ్య వివాదం చోటు చేసుకుంది. ఏలూరు మండల మాజీ అధ్యక్షుడు నేతల రవి చేతికి గాయం కాగా ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పలువురికి గాయాలయ్యాయి. ఒకరిపై మరొకరు విమర్శలు చేసుకోవడంతో పాటు దాడులు చేయడంతో ఉద్రిక్త పరిస్థితులు చోటు చేసుకున్నాయి.

రోటరీ ఆధ్వర్యాన షటిల్ కోర్ట్

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం

రోజులో కనీసం ఒక గంట సమయం ప్రతిఒక్కరూ వ్యాయామం కోసం కేటాయించడం అత్యంత అవశ్యకమైన అంశమని రోటరీ క్లబ్ అధ్యక్షులు దాకారపు కృష్ణ అన్నారు. రోటరీ కార్యదర్శి పూడా రాంగోపాల్(గోపీ) నిర్వహణలో రోటరీ జంగారెడ్డిగూడెం ఆధ్వర్యంలో పట్టణంలోని కాలేజ్ రోడ్డులోని శ్రీమద్ది ఆంజనేయ మార్క్స్ సమీపంలో తాత్కాలిక ప్రాతిపదికన ఏర్పాటు చేసిన షటిల్‌కోర్ట్‌ను దాకారపు కృష్ణ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక మంది క్రీడాభిమానుల కోరిక మేరకు షటిల్ కోర్టు ఏర్పాటు చేశామని తెలిపారు. వ్యక్తిగత వితరణతో రెండు లక్షల వ్యయంతో ఏర్పాటుచేసిన షటిల్ కోర్ట్‌ను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీ సభ్యులు కెఎల్ఎన్.ధనకుమార్, రాఘవరాజు ఆదివిష్ణు, చార్టర్ సభ్యులు చామర్తి శ్రీరాములు, బండారు సత్యనారాయణ, కొమ్ముకూరి నాగేశ్వరరావు, రొంగల దేవీప్రసాద్, మారిశెట్టి ప్రవీణ్, బవిరిశెట్టి హనుమాన్ తిలక్, మాణికల గంగాధర్, బోసురాజు పాల్గొన్నారు.

కేన్సర్ బాధితునికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - చింతలపూడి

ఆర్థికంగా స్తోమత ఉన్నవారు ఎంత మంది ఉన్నా సాటివారికి కొంతమంది మాత్రమే సాయం చేస్తారని వారిలో అజీమ్ ఛారిటీ వారు ముందుంటారని నగర పంచాయతీ కమిషనర్ ఎన్.రాంబాబు అన్నారు. పట్టణంలోని గణేష్‌కాలనీకి చెందిన షేక్‌బుజ్జిసాహెబ్ గొంతు కేన్సర్‌తో బాధపడుతున్నారు. విషయం తెలుసుకున్న అజీమ్ ఛారిటీ ఫౌండర్ ఎస్‌కె.ఆజాద్ అజీమ్ షరీఫ్ కుటుంబ సభ్యుల తరపున బాధితునికి రూ.ఐదు వేలు, బియ్యం అందించారు. నగర పంచాయతీ కమిషనర్ రాంబాబు చేతుల మీదుగా సోమవారం వీటిని అందించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఏళ్ల నాటి నుంచి ఆజాద్ సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. అజీమ్ ఛారిటీ వంటి స్వచ్ఛంద సంస్థలు నిస్సహాయంగా ఎదురు చూస్తున్నవారికి చేయూత ఇవ్వడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మసీదు కమిటీ అధ్యక్షుడు సయ్యద్ రహీమ్, జమాత్ అధ్యక్షుడు అక్బర్ అలి, ముస్లిం పెద్దలు సయ్యద్ ఖాజా, యాకూబ్ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు కోరుతూ వినతి

ప్రజాశక్తి - చింతలపూడి

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఏపి రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు కాలేషా, దొంత కృష్ణ అన్నారు. ఈ మేరకు సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఏపి రైతు సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో తహశీల్దార్ కృష్ణజ్యోతికి వినతిపత్రం అందించారు. ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని ఏపి రైతు సంఘం నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో ఏపి రైతు సంఘం నాయకులు తాడిగడప మాణిక్యాలరావు, తక్కెళ్లపాటి ప్రసాద్ పాల్గొన్నారు.

నిర్వాసితుల ధర్నా

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం

తమకు కేటాయించిన ఇళ్లను మార్పు చేయవద్దని మండలంలోని తాడువాయి ఆర్అండ్ఆర్ కాలనీ నిర్వాసితులు ఆందోళన చేపట్టారు. సోమవారం తాడువాయి పంచాయతీ పరిధిలోని చల్లవారిగూడెం ఆర్అండ్ఆర్ కాలనీలో శ్రీరామగిరి నిర్వాసితులు కాలనీ నిర్మాణాల వద్ద తమకు కేటాయించిన ఇళ్లను మార్పు చేయవద్దని ఇంటి పట్టాలతో ధర్నా చేశారు. ఈ సందర్భంగా పలువురు నిర్వాసితులు మాట్లాడుతూ అల్లూరు సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం శ్రీ రామగిరికి చెందిన 186 మందికి చల్లవారిగూడెంలో ఇళ్ల స్థలాలు కేటాయించి నిర్మించారని తెలిపారు. ఇటీవల అధికారులు చేసిన పొరపాటు వల్ల తమకు కేటాయించిన ఇళ్లను కాకుండా మరో చోటుకు వెళ్లాలని ఇబ్బంది పెట్టడం సరికాదని వాపోయారు. తమకు ఇచ్చిన పట్టాల ఆధారంగా కేటాయించిన ఇళ్లలోనే తాము నివాసం ఉండడానికి సిద్ధమయ్యామని తెలిపారు. ఉన్నతాధికారులు స్పందించి తమకు కేటాయించిన ఇళ్లను మార్పు చేయవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీరామగిరి నిర్వాసితులు సత్యనారాయణరాజు, ధనలక్ష్మి, లక్ష్మణరావు పాల్గొన్నారు.

కోర్లగుంటలో రీ సర్వే ప్రారంభం

ప్రజాశక్తి - ముసునూరు

సిఎం జగన్ చొరవతో రాష్ట్రంలో రీ సర్వే ప్రారంభించడం రైతులకు ఎంతో లాభమని వైస్ ఎంపిపి కోటగిరి రాజానాయన అన్నారు. మండలంలోని కోర్లగుంట గ్రామంలో తహశీల్దార్ దాసరి సుధ ఆధ్వర్యంలో సోమవారం డ్రోన్ ద్వారా రీ సర్వే ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన జెడ్‌పిటిసి సభ్యులు వరికూటి ప్రతాప్ మాట్లాడుతూ ఈ రీ సర్వే ద్వారా రైతులకు భూహక్కు - భూరక్ష కార్యక్రమం ద్వారా రైతులందరికీ రైతు పట్టాలు అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచి నక్కనబోయిన సత్యనారాయణ, ఎంపిటిసి సభ్యులు సుందరరావు, గోపవరం వైస్ ఎంపిపి-2 పాముల గంగాధరరావు, మండల సర్వేయర్ సురేష్, విఆర్ఒ పద్మ, సచివాలయం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

తిరుమలదేవిపేటలో 'ఇదేం ఖర్మ'..

ప్రజాశక్తి - టి.నరసాపురం

మండలంలోని తిరుమలదేవిపేటలో టిడిపి ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన టిడిపి పోలవరం నియోజకవర్గ ఇన్‌ఛార్జి బొరగం శ్రీనివాసులు మండల నాయకులతో కలిసి గ్రామంలో పర్యటించి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ర్యాలీ ప్రదర్శనలో సైకో పోవాలి సైకిల్ రావాలి అంటూ నినాదాలు చేశారు. అనంతరం బొరగం శ్రీనివాస్ మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి చేస్తున్న అరాచక పాలనపై ప్రజలు విసుగు చెందారని విమర్శించారు. జగన్మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన తర్వాత రాష్ట్రంలో నిత్యావసర సరుకులు, గ్యాస్, విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజల నడ్డి విరిచారన్నారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి గెలుపు ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శులు జయవరపు శ్రీరామ్మూర్తి, శీలం వెంకటేశ్వరరావు, రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షులు తోట లక్ష్మీనారాయణ, బొంతు సత్యనారాయణ, అద్దంకి జగ్గారావు, మోతుకుమిల్లి గోపాలరావు, జోనుబోయిన సోంబాబు, కాసననేని మాధవరావు, చిలక బాలయ్య, ఆచంట అనిల్, ఆచంట సూర్యనారాయణ పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాలు నిర్మించాలని వినతి

ప్రజాశక్తి - మండవల్లి

మహాత్మ జ్యోతి రావు పూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేరుతో మండల కేంద్రాల్లో కమ్యూనిటీ హాలు భవనాలను నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ అసోసియేషన్ అధ్యక్షులు ఎల్ఎస్.భాస్కరావు కోరారు. ఈ మేరకు సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో తహశీల్దార్ పి.సతీష్‌కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ అసోసియేషన్ కోశాధికారి దాసరి యోహన్‌రాజు, కైకలూరు నియోజకవర్గ జై భీమ్ పార్టీ కార్యదర్శి వట్టిప్రోలు సుధీర్ పాల్గొన్నారు.

ఘనంగా ఎస్ఐ పుట్టినరోజు వేడుక

ప్రజాశక్తి - ముదినేపల్లి

ముదినేపల్లి ఎస్ఐ షణ్ముఖసాయి పుట్టిన రోజు సందర్భంగా సోమవారం పలువురు ఆయనను కలిసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ముదినేపల్లిలోని ముస్లీం సోదరులు ఎస్ఐ షణ్ముఖసాయిని పోలీస్‌స్టేషన్‌లో కలిసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. పలువురు రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ రంగాలకు చెందిన వ్యక్తులు ఆయనకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.

నేరాలు - ఘోరాలు

ట్రాక్టర్ ఢీకొని వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి - జీలుగుమిల్లి

ద్వి చక్ర వాహనన్ని ట్రాక్టర్ ఢీ కొట్టిన ఘటనలో ఒకరు గాయాలపాలైన ఘటన మండలంలోని బర్రింకలపాడు వద్ద సోమవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... ఎపిఆర్ స్కూల్ అకౌంటెంట్‌గా పనిచేస్తున్న కుంజా పెంటప్ప స్కూల్ నుంచి బైక్‌పై బుట్టాయగూడెం వెళ్తుండగా అశ్వారావుపేట రోడ్డు నుంచి వస్తున్న ట్రాక్టర్ ఢీ కొట్టడంతో ఆయనకు గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే అతడిని జీలుగుమిల్లి పిహెచ్‌సికి తరలించారు. ప్రాథమిక చికిత్స అందించి అక్కడ నుంచి మెరుగైన చికిత్స నిమిత్తం జంగారెడ్డిగూడెం సాయి స్ఫూర్తి ఆసుపత్రికి తరలించారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు
ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం
సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం
సెల్: 83339 88814

చెత్త (రహ)దారులు..!

కలెక్టర్ ఆదేశాలు భేఖాతరు

కానరాని పంచాయతీ అధికారులు

ప్రజాశక్తి - మండవల్లి

జాతీయ రహదారి చెత్తకుప్పలకు నిలయం అయిపోయింది. పారిశుధ్యాన్ని సక్రమంగా నిర్వహించకపోవడంతో ఎక్కడపడితే అక్కడ చెత్త పెరిగిపోయి దుర్గంధం వెదజల్లుతూ దోమల వ్యాప్తికి కారణాలుగా మారిపోయాయి. రహదారుల వెంబడి చెత్త కనిపిస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటానని కలెక్టర్ ఆదేశాలు జారీ చేసినప్పటికీ పంచాయతీ అధికారులు పట్టనట్లు వ్యవహరిస్తూ చెత్తకుప్పలను తొలగించకపోవడంతో జాతీయ రహదారి డంపింగ్ యార్డ్‌గా మారిపోయింది. దీంతో రూ.లక్షలు వెచ్చించి నిర్మించిన సంపద కేంద్రం అలంకారప్రాయంగా మారిపోయిన సంఘటన మండల కేంద్రమైన మండవల్లిలో చోటు చేసుకుందని వాహనదారులు, గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండవల్లిలో పారిశుధ్యం పూర్తిస్థాయిలో పడకేసింది. పంచాయతీ అధికారుల నిర్లక్ష్యంతో స్టేషన్ రోడ్డు నుంచి పోలీస్‌స్టేషన్ వరకు జాతీయ రహదారిపై పది చోట్ల చెత్త కుప్పలు వెలిశాయి. మండలానికి చెందిన అధికారులు కార్యాలయాలకు వెళ్లి వస్తున్నారే తప్ప జాతీయ రహదారి ఉన్న చెత్తను పట్టించుకోవడంలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పారిశుధ్య రహిత గ్రామంగా తీర్చిదిద్దడానికి పంచాయతీకి ఆదాయం సమకూర్చే విధంగా రూ.ఏడు లక్షల నిధులు వెచ్చించి సంపద కేంద్రాన్ని నిర్మించి తడి, పొడి చెత్తను తరలించేలా డబ్బాలను కూడా అందించారు. సంపద కేంద్రం నిర్మించి ఏళ్లు గడుస్తున్నా నేటికీ ఒక డబ్బా చెత్తను కూడా సంపాద కేంద్రానికి తరలించలేదంటే పంచాయతీ అధికారులు విధులు ఏ విధంగా నిర్వహిస్తున్నారో తేటతెల్లమవుతుందని గ్రామస్తులు స్పష్టం చేస్తున్నారు. సంపద తయారు చేసే విధంగా కేంద్రానికి తరలిపోవాల్సిన చెత్త అధికారుల నిర్లక్ష్యంతో జాతీయ రహదారి పైకి చేరుతుంది. గన్నవరం వద్ద చెత్తతో పాటు కోడివ్యర్థాలు మృతి చెందిన చేపలు, జంతు కళేబరాలను కూడా పడేస్తున్నారు. దీంతో జాతీయ రహదారిపై ఉన్న చెత్తకుప్పల వద్ద పశువుల సంచారం ఎక్కువైపోయింది. పాడైన కూరగాయలను, పండ్లను తినేందుకు వస్తున్న ఆవులు, గేదెలు, పందులు, మేకల స్వైర విహారంతో రహదారి ప్రమాదాలు తరచూ సంభవిస్తున్నాయని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అంతేకాకుండా వర్షాలు ఆగిపోయి వారం గడుస్తున్నా రహదారి పైనుంచి ఇళ్లలోకి చేరిన మురుగునీటిని పంచాయతీ అధికారులు తొలగించకపోవడం దారుణమంటున్నారు. దీంతో మురుగునీటిలో దోమలు వ్యాప్తి చెందుతున్నాయని గ్రామస్తులు భయాందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి జాతీయ రహదారిపై ఉన్న చెత్తకుప్పలను తొలగించేలా చర్యలు తీసుకోవాలని, గ్రామంలో రహదారుల పైకి చేరిన మురుగునీటిని తొలగించి బ్లీచింగ్ చల్లించి వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు, వాహనదారులు ముక్తకంఠంతో కోరుతున్నారు. దీనిపై ఇన్‌ఛార్జి ఎంపిడిఒ పి.మల్లేశ్వరిని వివరణ కోరగా రహదారులపై చెత్తకుప్పలు ఉంటే చర్యలు తీసుకుంటానని జిల్లా కలెక్టర్ హెచ్చరికలు జారీ చేశారన్నారు. మండవల్లిలోని జాతీయ రహదారిపై చెత్త కుప్పలు వేయకుండా చర్యలు తీసుకోవాలని పంచాయతీ అధికారులకు సూచించామని తెలిపారు. పరిశీలించి చర్యలు తీసుకుంటామని చెప్పారు.

రహదారిపై ఉన్న చెత్త

ముదినేపల్లిలో జిమ్ ప్రారంభం

ప్రజాశక్తి - ముదినేపల్లి

ముదినేపల్లి సెంటర్‌లోని పెట్రోల్ బంకు ఎదురుగా, పాత ఎస్‌బిఐ భవనంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఫిట్‌జోన్ జిమ్‌ను కైకలూరు ఎంఎల్‌ఎ దూలం నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానసిక వికాసానికి, శారీరక దారుఢ్యానికి ప్రతిఒక్కరూ రోజు క్రమం తప్పకుండా వ్యాయమం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రామిశెట్టి సత్యనారాయణ, పార్టీ మండల అధ్యక్షులు ఎం.ఏసుబాబు, ఎంపిటిసి సభ్యులు కోటయ్య, ఎస్ఐ షణ్ముఖసాయి, కోఆప్షన్ సభ్యులు షేక్ అల్లాభక్షు, ఈడే వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

'సాయికల్యాణి అరెస్ట్ దారుణం'

ప్రజాశక్తి - కైకలూరు

ముల్పూరి సాయి కల్యాణి అరెస్టు అమానుషమని జెడ్‌పిటిసి మాజీ సభ్యులు బొమ్మనబోయిన విజయలక్ష్మి అన్నారు. సోమవారం ఆమె స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముల్పూరి సాయికల్యాణిని అరెస్ట్ చేయటం మహిళలను అవమానపరచటమేనన్నారు. హనుమాన్ జంక్షన్‌లో సాయి కల్యాణిని పోలీసులు తెల్లవారుజామున ఇంట్లోకి చొరబడి అరెస్టు చేయటం దారుణమన్నారు. ప్రజా సమస్యల పట్ల స్పందించి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేస్తున్న టిడిపి నేతల అక్రమ అరెస్టులు, దౌర్జన్యాలు చేయటం పరిపాటిగా మారిందన్నారు.

భగత్‌సింగ్ కాలనీలో సమస్యలు పరిష్కరించాలని ధర్నా

ప్రజాశక్తి - జీలుగుమిల్లి

జీలుగుమిల్లి పంచాయతీలోని భగత్ సింగ్ కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించాలని సిపిఎం మండల కార్యదర్శి తెల్లం దుర్గారావు డిమాండ్ చేశారు. సోమవారం భగత్ సింగ్ కాలనీ సమస్యలపై స్థానిక పార్టీ కార్యాలయం నుంచి సచివాలయం వరకు ప్రదర్శన నిర్వహించారు. సచివాలయం వద్ద కొంతసేపు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఉన్న భగత్‌సింగ్ కాలనీకి ఇంటింటికి మంచినీటి కుళాయిలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాలనీ ఏర్పడి ఐదేళ్లు కావస్తున్నా ఇప్పటికీ పూర్తిస్థాయిలో నీటి సౌకర్యం లేదని, కరెంటు, వీధిలైట్లు, డ్రెయినేజీలు, రోడ్లు వంటి మౌలిక సదుపాయాలు లేవన్నారు. అనంతరం పంచాయతీ సర్పంచి చిర్రి జగదాంబకు వినతిపత్రం అందించారు. సర్పంచి మాట్లాడుతూ కాలనీకి పైపులైన్ వేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సుందరయ్య కాలనీ నాయకులు నల్ల భీమ శంకర, భగత్ సింగ్ కాలనీ అధ్యక్షులు వాస శ్రీను, వైస్ ప్రెసిడెంట్ గజ్జల వెంకన్న బాబు, కార్యదర్శి మోజేష్, కమిటీ సభ్యులు కొత్తూరి వెంకటేశ్వరరావు, అక్బర్, నాగబాబు, కరుణ, రమణ, షర్మిల పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న సిపిఎం నాయకులు

'వాలంటీర్లను పార్టీ కార్యకర్తలుగా మారుస్తున్నారు'

నూజివీడు రూరల్ : ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేసేందుకు తీసుకొచ్చిన వాలంటీర్ వ్యవస్థను ప్రభుత్వం పార్టీ కార్యకర్తలగా వినియోగించుకోవడం నిబంధనలకు విరుద్ధమని టిడిపి నూజివీడు నియోజకవర్గ ఇన్‌ఛార్జి ముద్దరబోయిన వెంకటేశ్వరరావు అన్నారు. వాలంటీర్లను మా భవిష్యత్తు నువ్వే జగన్ కార్యక్రమంలో వాడుకోవటంపై నిరసన తెలియజేస్తూ టిడిపి నేతలు ముద్దరబోయిన వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం కార్యలయపు ఎఒకు సోమవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ముద్దరబోయిన మాట్లాడుతూ గ్రామాల్లో, పట్టణాల్లో అధికార పార్టీ నాయకుల వెంట వెళ్తున్న వాలంటీర్లు ప్రభుత్వ పథకాలు అమలవ్వాలంటే వైసిపికి ఓటు వేయాలని, లేకపోతే నిలిపివేస్తారని చెప్పడం నిబంధనలకు విరుద్ధమన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ సిహెచ్.దుర్గాప్రసాద్ ,లీగల్ సెల్ నాయకులు వాక రాజకుమార్, టిడిపి పట్టణ ప్రధాన కార్యదర్శి పల్లి నాగరాజు, బిసి సెల్ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి తలపండి రాజశేఖర్, తెలుగు మహిళలు జి.దుర్గాదేవి, శీలం పద్మ, జొన్నలగడ్డ శివలక్ష్మి, జివి.రామారావు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యల పరిష్కారానికి చర్యలు

ప్రజాశక్తి - భీమడోలు

మేజర్ పంచాయతీ గుండుగొలనుతో పాటు దాని పరిసరాల్లో గల ఇతర పంచాయతీల పరిధిలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి గుండుగొలను కేంద్రంగా విద్యుత్ ఉపకేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నామని ఎంఎల్‌ఎ పుప్పాల వాసుబాబు తెలిపారు. ఆయన సోమవారం సాయంత్రం గుండుగొలను గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా రూ.3.50 కోట్ల వ్యయంతో నిర్మించనున్న 33/11 కెవి విద్యుత్ ఉపకేంద్ర నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం గ్రామపంచాయతీ పరిధిలోని రెండో వార్డులో నిర్వహించిన జగనన్న మా భవిష్యత్తు కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. ఈ సందర్భంగా గ్రామ ఉపసర్పంచి, వైసిపి గ్రామ శాఖ అధ్యక్షులు ముదుండి సూర్యనారాయణరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. వైసిపి సచివాలయ గృహ సారథులు, వాలంటీర్లతో వారు ఇరువురు మాట్లాడారు. అనంతరం గ్రామంలో నిర్వహించిన ఇంటింటికి మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొని ప్రజలను కలిశారు.

పేదల సంక్షేమమే ధ్యేయం : వైసిపి

ప్రజాశక్తి - ముదినేపల్లి

పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పథకాలు ప్రవేశపెట్టి వాటిని తుచ తప్పకుండా అమలు చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ప్రజలంతా మరోసారి ఆశీర్వదించాలని ఎంపిపి రామిశెట్టి సత్యనారాయణ కోరారు. మండలంలోని సంకర్షణపురంలో, పెనుమల్లిలో జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి రామిశెట్టి సత్యనారాయణతో పాటు వైసిపి నేతలు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ పేదలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే మళ్లీ జగనన్న ముఖ్యమంత్రి అవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు ఎం.ఏసుబాబు, ఎంపిటిసి సభ్యులు వి.కొండలరావు, రాచూరి కుమార్, పెనుమల్లి సొసైటీ ఛైర్మన్ ముత్యాల రాంబాబు, గృహ సారథులు, స్థానిక నేతలు పాల్గొన్నారు.

బుట్టాయగూడెం : మండలంలోని దొరమామిడి సచివాలయం పరిధిలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కారం శాంతి, మండల కన్వీనర్ రాత్నాజీ, సర్పంచి, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

మండవల్లి : పేద ప్రజల అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న జగనన్నకు ప్రతిఒక్కరూ అండగా ఉండాలని కైకలూరు ఎంఎల్‌ఎ దూలం నాగేశ్వరరావు కోరారు. మండలంలోని లోకుముడిలో, చావలపాడులో సోమవారం నిర్వహించిన జగనన్న మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో కంటే జగనన్న ప్రభుత్వంలో పేద ప్రజలకు ఎంతో మేలు జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల జెసిఎస్ కన్వీనర్ పెద్దిరెడ్డి శ్రీరామ్ దుర్గప్రసాద్, లోకుముడి, చావలపాడు సర్పంచులు తలారి ధనలక్ష్మి, కరేటి నాగమణి, పార్టీ మండల అధ్యక్షులు గుమ్మడి వెంకటేశ్వరరావు, పిఎసిఎస్ అధ్యక్షులు బొమ్మనబోయిన గోకర్ణ యాదవ్, శివకృష్ణ, ఎఎంసి వైస్ ఛైర్మన్ గుండ్రాజు పాల్గొన్నారు.

జంగారెడ్డిగూడెం : పట్టణంలో నిర్వహిస్తున్న జగనన్నే మా నమ్మకం కార్యక్రమంలో భాగంగ సోమవారం తొమ్మిదో సచివాలయ పరిధిలో 25వ వార్డు కన్వీనర్ బత్తిన చిన్న ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మున్సిపల్ ఛైర్‌పర్సన్ బత్తిన నాగలక్ష్మి పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఒకటో వార్డు కౌన్సిలర్ ముప్పాని రమణ, షేక్ సుభాని, గెద్దాడ రాజు, గుబ్బల అబ్బాస్, విప్పర్తి సాయి పాల్గొన్నారు.

నూజివీడు : జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ వైస్ ఛైర్మన్ పగడాల సత్యనారాయణ తెలిపారు. పట్టణంలో సోమవారం ఆయన మాట్లాడుతూ అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు చెప్పారు. అన్ని కార్యక్రమాల ద్వారా లబ్ధి పొందుతున్న ప్రజలు సిఎం జగన్ పక్షాన నిలవడంతో ప్రతిపక్షాలకు మింగుడు పడడం లేదన్నారు.

సచివాలయాల్లో నగర కమిషనర్ తనిఖీలు

ప్రజాశక్తి - ఏలూరు టౌన్

ఏలూరు నగరపాలక సంస్థ కమిషనర్ వెంకటకృష్ణ ఫిల్‌హౌస్‌పేట 56, 58 సచివాలయాలను సోమవారం తనిఖీ చేశారు. సదరు సచివాలయాల్లో సిబ్బంది హాజరు, డైలీ డైరీ, స్పందన, మూవ్‌మెంట్, మీటింగ్ రిజిస్టర్లు తనిఖీ చేశారు. సిబ్బందిని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి రోజు మధ్యాహ్నంమూడు గంటల నుంచి ఐదు గంటల వరకు సిబ్బంది అందుబాటులో ఉండి తప్పనిసరిగా స్పందన అర్జీలు స్వీకరించాలని చెప్పారు.

తనిఖీ చేస్తున్న నగర పాలక సంస్థ కమిషనర్

గర్భిణులకు వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - కైకలూరు

గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు పౌష్టికాహారం అందించే పథకం వరంగా మారిందని పలువురు పేర్కొన్నారు. సోమవారం సితనపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రధాన మంత్రి సురక్షిత్ మాతృత్వ అభియాన్ కార్యక్రమం వైద్యాధికారి హేమలత ఆధ్వర్యంలో నిర్వహించారు. 38 మంది గర్భిణులకు పరీక్షలు చేశారు. వీరిలో ఆరుగురుని హై రిస్క్ గర్భిణులుగా గుర్తించి ప్రతి గర్భిణికి ఐరన్ ఫోలిక్ ఆసిడ్, కాల్షియమ్ సప్లీమెంట్స్ అందించారు. గర్భిణులకు, వారితో పాటు వచ్చినవారికి సత్యసాయి సేవా సంఘం వారు భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు అన్నపూర్ణ,మూర్తి, శ్రీనివాసరావు, కనకదుర్గ తేరాజమ్మ పాల్గొన్నారు.

గణిత పరీక్షకు 11 మంది గైర్హాజరు

ప్రజాశక్తి - కలిదిండి

పదో తరగతి గణిత శాస్త్రం పరీక్షకు 11 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు ఎంఇఒ కొల్లాటి నరేష్ కుమార్ తెలిపారు. మండలంలో ఐదు పరీక్షా కేంద్రాలు ఆరుతెగలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 174 మంది విద్యార్థులకు నలుగురు, కోరుకొల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 254 మందికి ఒకరు, కలిదిండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎ కేంద్రంలో 173 మందికి నలుగురు, బి కేంద్రంలో 113 మందికి ఒకరు, భాస్కరరావు పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 134 మందికి ఒకరు చొప్పున గైర్హాజరయ్యారన్నారు. మొత్తం 848 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా 837 మంది విద్యార్థులు హాజరయ్యారన్నారు.

పాస్‌పోర్టు పోయినది

పోడూరు మండలం, పోడూరు పెద్దపేటకు చెందిన బద్దా విజయ్‌కుమారి, భర్త: చిరంజీవి కు చెందిన **M8392087** నెంబర్ గల పాస్‌పోర్టు జిరాక్స్ నిమిత్తం పోడూరు నుండి పాలకొల్లు మోటార్ సైకిల్‌పై తీసుకు వెళుతుండగా మార్చి 25వ తేదీన పాస్‌పోర్టు కలిగి ఉన్న కవరు మార్గ మధ్యలో పడిపోయినది. కావున నా పాస్‌పోర్టు ఎవరికైనా దొరికినచో ఈక్రింది అడ్రసుకు సంప్రదించగలరు.

అడ్రస్: బద్దా విజయ్‌కుమారి
భర్త: చిరంజీవి, ఇంటి నెంబర్: 8-48
పెద్దపేట, పోడూరు మండలం
పశ్చిమగోదావరి జిల్లా,
పిన్‌కోడ్ నెంబర్:534327
సెల్: 9989783571

In the Court of the Principal Junior Civil Judge, Tanuku
O.S. 657/2020

Between:
Bank of Baroda (Erstwhile Vijaya bank), Alamuru ...*Plaintiff*
Vs
Vemula Kedareswari, another ...*Defendants*

వాది తరుపున చేసిన ప్రకటన

ప్రతివాదులు:
1. వేముల కేదారేశ్వరి, W/o. యర్రియ్య, హిందువు, స్త్రీ, 57 సంIIలు, గగ్గిపర్రు, యలమంచిలి మండలం, నర్సాపురం JCJC.
2. వేముల సూర్య వంశీధర్, S/o. చంద్రశేఖర్, హిందువు, పురుషుడు, 41 సంIIలు, గగ్గిపర్రు, యలమంచిలి మండలం, నర్సాపురం JCJC.

పై నెంబరు దావా గ్రంథములో ప్రతివాదులైన మీకు ఎన్ని పర్యాయములు సమన్లు పంపించిననూ మీకు అమలు జరగనందున శ్రీ కోర్టు వారి ఆదేశముల ప్రకారం ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది ఏమనగా మీరు **ది. 12-04-2023వ తేదీన ఉదయం 10.30 నిIIలకు** మీరు స్వయముగా గాని, ప్లీడరు ద్వారా గాని పై కోర్టు నందు హాజరై మీ తాలూకా ఆక్షేపణలు తెలియజేసుకొనవలసినది గాను, అట్లుకాని యెడల మీపై పరోక్షమున తీర్మానించ బడునని ఇందుమూలముగా తెలియపర్చడమైనది.

D.S.V.KRISHNAJI
Advocate, Tanuku

In the Court of the I Additional Junior Civil Judge, Tanuku
O.S. 200/2020

Between:
Bank of Baroda (Erstwhile Vijaya bank), Alamuru ...*Plaintiff*
Vs
Kondeti Sriramachandra Murthy, another ...*Defendants*

వాది తరుపున చేసిన ప్రకటన

ప్రతివాదులు:
1. కొండేటి శ్రీరామచంద్రమూర్తి, S/o. వెంకట రమణారావు, హిందువు, పురుషుడు, 59 సంIIలు, అడవిపాలెం, యలమంచిలి మండలం, నర్సాపురం JCJC.
2. పజ్జారి రమేష్, S/o. మల్లేశ్వరరావు, హిందువు, పురుషుడు, 39 సంIIలు, బిసి ట్యాంక్ వీధి, పాలకొల్లు, పాలకొల్లు JCJC.

పై నెంబరు దావా గ్రంథములో ప్రతివాదులైన మీకు ఎన్ని పర్యాయములు సమన్లు పంపించిననూ మీకు అమలు జరగనందున శ్రీ కోర్టు వారి ఆదేశముల ప్రకారం ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది ఏమనగా మీరు **ది. 12-04-2023వ తేదీన ఉదయం 10.30 నిIIలకు** మీరు స్వయముగా గాని, ప్లీడరు ద్వారా గాని పై కోర్టు నందు హాజరై మీ తాలూకా ఆక్షేపణలు తెలియజేసుకొనవలసినది గాను, అట్లుకాని యెడల మీపై పరోక్షమున తీర్మానించ బడునని ఇందుమూలముగా తెలియపర్చడమైనది.

T.RAMADEVI
Advocate, Tanuku

పాస్‌పోర్టు పోయినది

తోట శ్రీను, తండ్రి: నారాయుడు అను నేను నా యొక్క పాస్‌పోర్టు పోయినది. ఇంటి నుండి వడలి జిరాక్స్ సెంటర్‌కు వెళుతుండగా మార్గ మధ్యంలో నా యొక్క పాస్‌పోర్టు పడిపోయినది. పాస్‌పోర్టు నెంబరు **B2027792** గల పాస్‌పోర్టు ఎవరికైనా దొరికిన యెడల ఈక్రింది అడ్రస్‌కు తెలియజేయగలరు.

అడ్రస్: తోట శ్రీను
తండ్రి: నారాయుడు
H.No. 8-136/1, పల్లవారితోట
పెనుగొండ మండలం, పIIగోIIజిల్లా
పిన్: 534324
సెల్: 9000149917

In the Court of the Principal Junior Civil Judge, Tanuku
O.S. 570/2020

Between:
Bank of Baroda (Erstwhile Vijaya bank), Tanuku ...*Plaintiff*
Vs
Tholeti Dhamayanthi, another ...*Defendants*

వాది తరుపున చేసిన ప్రకటన

ప్రతివాదులు:
1. తోలేటి దమయంతి, W/o. నాగేశ్వరరావు, హిందువు, స్త్రీ, 51 సంIIలు, డో.నెం. 3-75, గగ్గిపర్రు, యలమంచిలి మండలం, నర్సాపురం JCJC.
2. వేముల కేదారేశ్వరి, W/o. యర్రియ్య, హిందువు, స్త్రీ, 46 సంIIలు, డో.నెం. 4-125, గగ్గిపర్రు, యలమంచిలి మండలం, నర్సాపురం JCJC.

పై నెంబరు దావా గ్రంథములో ప్రతివాదులైన మీకు ఎన్ని పర్యాయములు సమన్లు పంపించిననూ మీకు అమలు జరగనందున శ్రీ కోర్టు వారి ఆదేశముల ప్రకారం ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది ఏమనగా మీరు **ది. 12-04-2023వ తేదీన ఉదయం 10.30 నిIIలకు** మీరు స్వయముగా గాని, ప్లీడరు ద్వారా గాని పై కోర్టు నందు హాజరై మీ తాలూకా ఆక్షేపణలు తెలియజేసుకొనవలసినది గాను, అట్లుకాని యెడల మీపై పరోక్షమున తీర్మానించ బడునని ఇందుమూలముగా తెలియపర్చడమైనది.

N.RAVI SHANKAR
Advocate, Tanuku

In the Court of the Principal Junior Civil Judge, Tanuku
O.S. 276/2020

Between:
Bank of Baroda (Erstwhile Vijaya bank), Alamuru ...*Plaintiff*
Vs
Thonta Hemalatha, another ...*Defendants*

వాది తరుపున చేసిన ప్రకటన

ప్రతివాదులు:
1. తొంట హేమలత, W/o. శేకర్, హిందువు, స్త్రీ, 51 సంIIలు, డో.నెం. 8-48/1ఎ, అడవిపాలెం, యలమంచిలి మండలం, నర్సాపురం JCJC.
2. కట్టా పద్మావతి, W/o. వెంకటేశ్వరరావు, హిందువు, స్త్రీ, 50 సంIIలు, గగ్గిపర్రు, యలమంచిలి మండలం, నర్సాపురం JCJC.

పై నెంబరు దావా గ్రంథములో ప్రతివాదులైన మీకు ఎన్ని పర్యాయములు సమన్లు పంపించిననూ మీకు అమలు జరగనందున శ్రీ కోర్టు వారి ఆదేశముల ప్రకారం ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది ఏమనగా మీరు **ది. 12-04-2023వ తేదీన ఉదయం 10.30 నిIIలకు** మీరు స్వయముగా గాని, ప్లీడరు ద్వారా గాని పై కోర్టు నందు హాజరై మీ తాలూకా ఆక్షేపణలు తెలియజేసుకొనవలసినది గాను, అట్లుకాని యెడల మీపై పరోక్షమున తీర్మానించ బడునని ఇందుమూలముగా తెలియపర్చడమైనది.

N.RAVI SHANKAR
Advocate, Tanuku

In the Court of the Principal Junior Civil Judge, Tanuku
O.S. 366/2020

Between:
Bank of Baroda (Erstwhile Vijaya bank), Alamuru ...*Plaintiff*
Vs
Tholeti Kanaka Durga, another ...*Defendants*

వాది తరుపున చేసిన ప్రకటన

ప్రతివాదులు:
1. తోలేటి కనకదుర్గ, W/o. సత్యమూర్తి, హిందువు, స్త్రీ, 44 సంIIలు, గగ్గిపర్రు, యలమంచిలి మండలం, నర్సాపురం JCJC.
2. వేముల సూర్య వంశీధర్, S/o. చంద్రశేఖర్, హిందువు, పురుషుడు, 42 సంIIలు, గగ్గిపర్రు, యలమంచిలి మండలం, నర్సాపురం JCJC.

పై నెంబరు దావా గ్రంథములో ప్రతివాదులైన మీకు ఎన్ని పర్యాయములు సమన్లు పంపించిననూ మీకు అమలు జరగనందున శ్రీ కోర్టు వారి ఆదేశముల ప్రకారం ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది ఏమనగా మీరు **ది. 12-04-2023వ తేదీన ఉదయం 10.30 నిIIలకు** మీరు స్వయముగా గాని, ప్లీడరు ద్వారా గాని పై కోర్టు నందు హాజరై మీ తాలూకా ఆక్షేపణలు తెలియజేసుకొనవలసినది గాను, అట్లుకాని యెడల మీపై పరోక్షమున తీర్మానించ బడునని ఇందుమూలముగా తెలియపర్చడమైనది.

D.S.V.KRISHNAJI
Advocate, Tanuku

In the Court of the Principal Junior Civil Judge, Tanuku
O.S. 552/2020

Between:
Bank of Baroda (Erstwhile Vijaya bank), Tanuku ...*Plaintiff*
Vs
Midde lalitha Kumari, another ...*Defendants*

వాది తరుపున చేసిన ప్రకటన

ప్రతివాదులు:
1. మిద్దే లలితకుమారి, W/o. రామారావు, హిందువు, స్త్రీ, 48 సంIIలు, డో.నెం. 4-95, గగ్గిపర్రు, యలమంచిలి మండలం, నర్సాపురం JCJC.
2. వేముల సూర్య వంశీధర్, S/o. చంద్రశేఖర్, హిందువు, పురుషుడు, గగ్గిపర్రు, యలమంచిలి మండలం, నర్సాపురం JCJC.

పై నెంబరు దావా గ్రంథములో ప్రతివాదులైన మీకు ఎన్ని పర్యాయములు సమన్లు పంపించిననూ మీకు అమలు జరగనందున శ్రీ కోర్టు వారి ఆదేశముల ప్రకారం ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది ఏమనగా మీరు **ది. 13-04-2023వ తేదీన ఉదయం 10.30 నిIIలకు** మీరు స్వయముగా గాని, ప్లీడరు ద్వారా గాని పై కోర్టు నందు హాజరై మీ తాలూకా ఆక్షేపణలు తెలియజేసుకొనవలసినది గాను, అట్లుకాని యెడల మీపై పరోక్షమున తీర్మానించ బడునని ఇందుమూలముగా తెలియపర్చడమైనది.

N.RAVI SHANKAR
Advocate, Tanuku